నూతన వధూవరులకు దుబ్బాక ఎమ్మెల్యే శుభాకాంక్షలు

చేగుంటలో జర్నలిస్ట్ వీరేశంవీణవీరమణి కుమార్తె వివాహవేడుకలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట,ఫిబ్రవరి 2: చేగుంటలో జరిగిన వివాహ వేడుకల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సీనియర్ జర్నలిస్ట్ నారిశెట్టి వీరేశంవీణవీరమణి కుమార్తె శ్రీలత(స్నేహ)-శ్రీకాంత్ వివాహం చేగుంటలో ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చేగుంట, నార్సింగి మండల అధ్యక్షుడు కొమండ్ల నారాయణరెడ్డి, మైల రాంబాబు, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, సిద్ధప్ప, మాజీ సర్పంచ్‌లు మోహన్‌రాథోడ్,స్వాతీశ్రీనివాస్, నాయకులు సంతోష్‌కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ఆశీర్వాదం

మెదక్‌రూరల్, ఫిబ్రవరి 2 : మండలంలోని మంబోజిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రభాకర్ బంధువుల వివాహం మెదక్ పట్టణంలోని ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగింది. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

ప్రభుత్వ దవాఖానలో లక్ష్మిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌రూరల్, ఫిబ్రవరి 2 : హవేళిఘన్‌పూర్ మండలం సర్దన గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాజేశ్వర్‌రావు తండ్రి సర్వోత్తమ్‌రావు శనివారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అదివారం గ్రామంలో రాజేశ్వర్‌రావు కుటుంబసభ్యులను పరామర్శించారు.

అదేవిధంగా మెదక్ మండలం మక్తభూపతిపూర్‌కు చెందిన బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి మహేశ్ యాదవ్ తల్లి లక్ష్మి అనారోగ్యం బారిన పడి ప్రభుత్వ దవాఖానలో చికిత్సపొందుతున్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆమెను పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. వారి వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అంజాగౌడ్, నాయకులు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న ఫాస్టర్ డేవిడ్ రిచర్డ్స్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 2 : భక్తులు, పర్యాటకులతో మెదక్ చర్చి కిటకిటలాడింది. ఆదివారం సెలవు కావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు, పర్యాటకులు వేలాదిగా తరలి రావడంతో చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం గంట గంటకు జరిగిన ప్రార్థనల్లో భక్తులు పాల్గొన్నారు. చర్చి ప్రెసీబేటరి ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్యతోపాటు ఫాస్టర్లు దైవసందేశం చేసి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం భక్తులు వసతి గృహాలతోపాటు చర్చి పరిసరాల్లో చెట్ల కింద వంటవార్పు చేసుకున్నారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు గంట సంపత్, సువర్ణడగ్లస్, జాన్సన్, భానీ, జాయ్‌ముర్రే తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో భక్తజన సందడి

ఏడుపాయల వనదుర్గమాత దర్శనానికి బారులు తీరిన భక్తులు

పాపన్నపేట, ఫిబ్రవరి 2 : పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ మాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వేకువజాము నుంచే వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలలు సమర్పించారు. ఈవో చంద్రశేఖర్, సిబ్బంది భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. పాపన్నపెట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

దుర్గమ్మ సేవలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

వనదుర్గమాతను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి తీర్థప్రసాదం అందజేశారు.

పలువురికి మాజీ సర్పంచ్ చేయూత

శివ్వంపేట, ఫిబ్రవరి 2 : జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చాలని శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతినవీన్‌గుప్తా అన్నారు. మండలంలోని దొంతి గ్రామానికి చెందిన గుణంగారి తారక్ ఇటీవల జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. తారక్ ప్రతిభను గుర్తించిన స్రవంతినవీన్‌గుప్తా ఆదివారం రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. శభాష్‌పల్లి గ్రామంలో గుండె భవాని వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. మరిన్ని సేవలందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

పోతులబొగుడ గ్రామంలో పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి రూ. 15వేల విలువ చేసే క్రికెట్ కిట్టును పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా నల్లపోచమ్మకు బోనాలు

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 2 : పెద్దశంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం కాలనీ మహిళలు బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని భాజాభజంత్రీలతో కాలనీలో ఊరేగింపుగా బయల్దేరి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

దుకాణానికో బిల్లు.. రకానికో ధర



ముందు ఒక బిల్లు వేసి.. వెనకాల అధిక ధరకు బిల్లు ఇచ్చిన చిట్టి



దర్జాగా అధిక ధరకు బిల్లు ఇచ్చి అమ్ముతున్న చిట్టి

నకిలీ బిల్లుపై అధిక ధరతో బిల్లు వేసి అమ్ముతున్న షాపు యజమాని

- ఎరువుల అమ్మకాల్లో ఇష్టారీతిన విక్రయం
- ఎమ్మార్పీ కంటే అధికంగా అమ్ముతున్నా పట్టించుకోని వ్యవసాయాకారులు
- నకిలీ బిల్లులతో రైతులను మోసగిస్తున్న ఫర్టిలైజర్ యజమానులు

కౌడిపల్లి, ఫిబ్రవరి 2: అక్కడ అమాయక రైతులే వారి టార్గెట్. దుకాణానికి ఒక ధర చొప్పున ఎరువులు, విత్తనాలు విక్రయిస్తారు. ఇష్టారీతిలో బిల్లులు చేస్తారు. ఎమ్మార్పీ ధరతో బిల్లిచ్చి, వెనకాల వారికి కావాల్సిన అమౌంట్‌ను వేస్తారు. అదే చెల్లించాలని రైతులకు గదమాయిస్తారు. దీంతో రైతులు చేసేదిలేక వారు చెప్పినంత చెల్లించి, ఇచ్చిన ఎరువులు, విత్తనాలు తీసుకెళ్తున్నారు. ఇది కౌడిపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని మొత్తం 13 ఎరువు దుకాణాల్లో జరుగుతున్న తంతు.

చెప్పిన ధరే చెల్లించాలి

ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీకి అమ్మాల్సింది పోయి, ఎవరికి నచ్చిన ధరకు వారు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తూ అన్నదాతలను నిలువునా ముంచుతున్నారు. ఇంత తతంగం జరిగానా వ్యవసాయ అధికారులు నిమ్మకునీరెత్తకుండా వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా లేదా, ఒరిజినల్ బిల్లుపై బస్తా ధర వేసి రైతు సంతకం తీసుకుని అమ్మాలి. అదేమీ పట్టకుండా నకిలీ బిల్లు లిచ్చి నచ్చిన ధరకు నిబంధనలకు విరుద్ధంగా దుకాణానికో ధర కాడికి ఎరువులను విక్రయిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. యూరియా బస్తా రూ.266లకు అమ్మాల్సి ఉండగా, ఒక్కో సంచికి రూ.15 నుంచి 20 అధికంగా బిల్లులిచ్చి మరీ దర్జాగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. షాపు ఎదుట స్టాక్ బోర్డులో ఏ బస్తా ఏ ధరకు అమ్మాలనే స్టాక్‌బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉన్నా, యజమానులకు మాత్రం ఇదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేయడంతో గతంలో ఇదే తరహాలో అధిక ధరకు ఎరువులు అమ్మిన యజమానులకు అధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చినా వారి తీరు మారలేదు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. అన్నదాతలను మోసం చేస్తున్న ఫర్టిలైజర్ దుకాణాదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఆర్థిక సాయం

నిజాంపేట, ఫిబ్రవరి 2 : నిజాంపేట వంజరి సంఘంలో ఆదివారం గ్రామానికి చెందిన వడ్ల భాగయ్య మనవరాలు దేవి వివాహం జరిగింది. బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి స్థానిక నాయకుల ద్వారా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, మావురం రాజు, మల్లేశం,నగేశ్ తదితరులు ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

రామాయంపేట సీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట, ఫిబ్రవరి 2 : వైద్యులు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన చికిత్స అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఆదివారం రామాయంపేట సీహెచ్‌సీ వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి దవాఖానలోని ఫార్మసీ, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, మెడికల్ స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. వైద్య సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. దవాఖానను నిత్యం శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. రోగులకు నిత్యం అందుబాటులో మెరుగైన వైద్య సేవలందించాలని పేర్కొన్నారు. దవాఖానలో ఔషధ నిల్వలను ఎప్పటికప్పుడు చూసి పెట్టుకోవాలన్నారు. దవాఖానలో రోగులకు శుచికరమైన, బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అనంతరం వైద్య సిబ్బందిని దవాఖాన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

- సీసీ కెమెరాలతో నిఘా
- జిల్లా వ్యాప్తంగా 33 పరీక్షా కేంద్రాలు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 2: ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు సోమవారం నుంచి ఈ నెల 23వ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగనున్నాయి. జిల్లాలో 59 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో 16 ప్రభుత్వ, 10 ప్రైవేట్, 33 సెక్టోరియల్ కళాశాలలు ఉన్నాయి. ప్రథమ సంవత్సరంలో 6,066 మంది, ద్వితీయ సంవత్సరంలో 6,418 విదార్థులు కలిపి మొత్తం 12,484 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా రెగ్యులర్, ఒకేషనల్ కళాశాలలతో కలిపి మొత్తం 7,840 మంది సెకండియర్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారు.

పరీక్షా కేంద్రాలు ఇవే..

జిల్లా వ్యాప్తంగా 33 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మెదక్‌లో 6, నర్సాపూర్‌లో 5, తూప్రాన్‌లో 4, రామాయంపేటలో 5, చేగుంటలో 2, కౌడిపల్లిలో 2, పెద్ద శంకరంపేటలో 2, పాపన్నపేటలో 1, అల్లాదుర్గంలో 1, నార్సింగిలో 1, కోల్చారంలో 1, టేక్‌మాల్, వెల్దుర్తి 1, చిన్నశంకరంపేట 1 చొప్పున పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు, ఇందులో జనరల్ విద్యార్థుల కోసం 26, వోకేషనల్ విద్యార్థుల కోసం 7 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను ఇంటర్ బోర్డు కార్యదర్శి సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించనున్నారు.

పకడ్బందీగా ప్రాక్టికల్ పరీక్షలు

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. 7,840 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఈనెల 3 నుంచి 23 వరకు నాలుగు విడతల్లో జిల్లా వ్యాప్తంగా 33 పరీక్ష కేంద్రాల్లో ప్రాక్టికల్స్ నిర్వహించనున్నాం. విద్యార్థులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నాం. – మాధవి, డీఐఈవో

మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం

పెద్దశంకరంపేట,ఫిబ్రవరి 2 : పెద్దశంకరంపేట మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బుగుడాల సాయిలు, ఉపాధ్యక్షుడిగా సుభాశ్, కార్యదర్శిగా ఎల్లయ్య, తదితరులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకుడి దుర్మరణం

మృతిచెందిన స్వామి(ఫైల్)

రామాయంపేట, ఫిబ్రవరి 2 : రామాయంపేటలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. రామాయంపేటకు చెందిన పోచమ్మల స్వామి(55) పట్టణంలో బైక్‌పై హైదరాబాద్ రోడ్డు వద్ద పెట్రోల్ కోసం వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరోబైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్వామికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.

మరో బైక్‌పై ఉన్న వ్యక్తికి సైతం తీవ్రగాయాలు కాగా రామాయంపేటలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

సామ్యతండాలో వ్యక్తి దారుణ హత్య

మృతుడు మదన్‌లాల్ (ఫైల్)

శివ్వంపేట, ఫిబ్రవరి 2 : ఇంట్లో ఉన్న వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్యచేసిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని టిక్యదేవమ్మగూడ గ్రామ పరిధిలోని సామ్యతండాకు చెందిన మాలోత్ మదన్‌లాల్(40) భార్య గొడవల కారణంగా పుట్టింటికి వెళ్లింది. ఏడాది క్రితం మదన్‌లాల్ తల్లిదండ్రులు సైతం చనిపోయారు. ఇంట్లో ఒక్కడే ఉంటున్నాడు. రోజు మాదిరిగానే శనివారం రాత్రి ఇంట్లో ఒక్కడే పడుకున్నాడు. ఆదివారం సాయంత్రం వరకు తండా ప్రజలు ఇంటి డోర్లు తెరిచి ఉండటాన్ని గమనించి చూడగా మదన్‌లాల్ రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై మధుకర్‌రెడ్డి సిబ్బందితో ఘటనా స్థలానికి హుటాహుటినీ చేరుకుని పరిశీలించారు. తూప్రాన్ సీఐ రంగకృష్ణ, డాగ్‌స్క్వాడ్, సిబ్బంది చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

'ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డి'

మూసాపేట్ గ్రామంలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నర్సాపూర్,జనవరి 2 : ఎస్సీ వర్గీకరణ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పారని, ఈ నెల 7 లోగా వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మూసాపేట్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూసాపేట్ యువచైతన్యం యూత్, గ్రామస్తుల చేరిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, మండల అధ్యక్షుడు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, యువ చైతన్యం యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 2 : చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్‌లో చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతనెల 28న మెదక్ న్యూ బస్టాండ్ వద్ద సుమారు 35 ఏండ్ల వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండగా పట్టణ పోలీసులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఆదివారం చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు సీఐ తెలిపారు. వివరాలు తెలిసినవారు మెదక్ పట్టణ సీఐ, టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దు..

గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఏ.శరత్

నర్సాపూర్,జనవరి 2 : విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఏ.శరత్ పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల కళాశాలను ప్రిన్సిపాల్ సెక్రటరీ శరత్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే బంగారు భవిష్యత్‌కు పునాదులు వేసు కోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి కోసం ఆర్‌వో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కోరగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గురుకులం ఓఎస్‌డీ శ్రీనివాస్‌రెడ్డి, మెదక్ జోన్ ఆర్సీ గంగారాంనాయక్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్

రామాయంపేట, ఫిబ్రవరి 2 : ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కాలని జాతీయ సైక్లింగ్ అవార్డు గ్రహీత, సైక్లింగ్ కోచ్ దండు యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం రామాయంపేట మెదక్ చౌరస్తాలో సైక్లింగ్‌ను ప్రారంభించారు. అనంతరం కోచ్ యాదగిరి మాట్లాడుతూ ప్రతి మనిషి వారంలో ఒక్క రోజైనా సైకిల్‌ను పది కిలోమీటర్లు తొక్కితే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కౌడిపల్లి,ఫిబ్రవరి 2 : మండలకేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రం క్రిష్ణగౌడ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. నూతనంగా ఎన్నికైన క్రిష్ణగౌడ్ మాట్లాడుతూ.. గౌడన్నల హక్కుల సాధనకు, ఆర్థికావృద్ధికి నిరంతరం కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గగౌడ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజగౌడ్, కౌడిపల్లి మండల అధ్యక్షుడు పుండరీకం గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు సామూహిక అక్షరాభ్యాసం

రామాయంపేట, ఫిబ్రవరి 2 : పట్టణంలోని అశోక్‌సింఘాల్ భరతమాత ఆలయంలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలోని 10 నుంచి 12 గంటల వరకు గాయత్రి, సరస్వతి హోమాలు, అక్షరాభ్యాసం, సాంస్కృతిక, శిశువాటిక, శిక్షణ వ్యవస్థలు, గ్రంథాలయ ప్రారంభం, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లితండ్రులు విజయవంతం చేయాలని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

పర్కిబండలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీరామ్

మనోహరాబాద్, ఫిబ్రవరి 2 : మండలంలోని పర్కిబండ, తుపాకులపల్లి గ్రామాలకు చెందిన ఆరుగురికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆ పార్టీ నాయకుడు మంచు శ్రీరాం ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు, అంజనేయులు, మల్లేశ్,రాములు, రమేశ్, మహేశ్, భగవాన్, అశోక్, ఎల్లం, శ్రీరామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బీమా పథకం ప్రవేశపెట్టాలి

నిజాంపేట,ఫిబ్రవరి2 : రైతు బీమా వలే ఉపాధి కూలీలకు ప్రమాద బీమా పథకం ప్రవేశపెట్టాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజీవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం నస్కల్‌లో 19వ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల దినోత్సవంలో భాగంగా సంజీవ్ ఉపాధి కూలీలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ.. జాబ్ కార్డు ఉన్న ఒక్కో కుటుంబానికి 200 రోజుల పాటు పని కల్పిస్తూ..రోజుకు రూ.600 వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిద్ధిరాములు, సీఐటీయూ నాయకురాలు బాలమణి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఉపాధి కూలీలు ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మనోహరాబాద్, ఫిబ్రవరి 2 : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించే 'లక్ష డప్పుల వేయి గొంతులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మురళి అన్నారు. ఆదివారం చలో హైదరాబాద్ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ కాళ్లకల్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ధర్మేశ్, ఉపాధ్యక్షుడిగా సదానంద, పూర్ణస్వామి, జనరల్ సెక్రటరీ నాగభూషణం, కోశాధికారిగా ప్రభాకర్, ఆర్గనైజర్ పవన్‌ను నియమించారు. ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 2 : మండలంలోని శాలిపేట, మడూర్ 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయ ఉంటుందని ఏఈ దినకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శాలిపేట, చెన్నాయపల్లి, మడూర్, ఖాజాపూర్ రామాయపల్లి వెంకట్‌రావ్‌పల్లి గ్రామాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివ